నేడే అసెంబ్లీ రిజల్ట్స్

- బద్దెనపల్లి వెల్ఫేర్ హాస్టల్‌లో కౌంటింగ్
- అన్ని ఏర్పాట్లు చేసిన అధికారులు
- ఉదయం 8 గంటలకు లెక్కింపు షురూ
- పోలింగ్ స్టేషన్లు 547, టేబుల్స్ 28
- సిరిసిల్ల 14, వేములవాడ 14
- సిరిసిల్ల రౌండ్లు 21, వేములవాడ 19
- 9 గంటలకు ఫస్ట్ రౌండ్ ఫలితాలు
- ఒక్కో టేబుల్‌కు మైక్రోఅబ్జర్వర్

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 2 (నమస్తే తెలంగాణ) అసెంబ్లీ ఎన్నికల ఓట్ల కౌంటింగ్‌కు సర్వం సిద్ధమైంది. అభ్యర్థుల భవితవ్యం నేడు తేలనున్నది. పోలైన ఓట్ల లెక్కింపునకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి బాలికల సాంఘిక సంక్షేమ హాస్టల్‌లో కౌంటింగ్ నిర్వహించనున్నారు. జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాలకు సంబంధించి ఓట్ల లెక్కింపును చేపట్టనున్నారు. ఉదయం 8గంటలకు కౌంటింగ్ ప్రారంభిస్తారు. 9గంటలకు మొదటి ఫలితం వెలువడనుండగా, మొత్తం ఫలితాలు సాయంత్రం నాలుగు గంటల వరకు వెల్లడయ్యే అవకాశాలున్నాయి. జిల్లాలో మొత్తం 547 పోలింగ్ స్టేషన్లు ఉండగా, అందులో సిరిసిల్ల 287, వేములవాడ 260 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి. మొత్తం 4,66,677 మంది ఓటర్లు ఉన్నారు. అందులో పురుషులు 2,26,553, మహిళలు 2,40,087 మంది ఓటర్లు ఉండగా, 1,88,202 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. సిరిసిల్ల 77, వేములవాడ 78శాతం పోలింగ్ నమోదైంది. గత 2018లో కన్నా తక్కువ శాతం రికార్డయింది. 56వేల పైచిలుకు మంది ఓటు వేయలేదు. ఓటేసిన వారిలోనూ అత్యధికంగా మహిళలే ఉన్నారు. కొత్తగా 50వేల మంది యువత తొలి ఓటు వేశారు. కాగా సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాలకు కౌంటింగ్ ఒకే చోట నిర్వహిస్తున్నారు. ఒక్కో నియోజకవర్గానికి 14టేబుళ్లు ఏర్పాటు చేశారు. లెక్కింపులో జాప్యం జరుగకుండా చర్యలు తీసుకుంటున్నారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్లను లెక్కిస్తారు. పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి సిరిసిల్ల అసెంబ్లి నియోజకవర్గానికి 4టేబుళ్లు, వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గానికి 3టేబుళ్ల చొప్పున కేటాయించారు. సిరిసిల్ల నియోజకవర్గం 21రౌండ్లు, వేమువాడ అసెంబ్లీ నియోజకవర్గంలో 19రౌండ్లు లెక్కిస్తారు.

కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్ఠ భద్రత

కౌంటింగ్ కేంద్రం వద్ద పోలీసులు పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. కేంద్ర రిజర్వు బృందాలతో పాటు సివిల్ పోలీసులు రెండు వందల మందితో పహారా కాస్తున్నారు. జిల్లావ్యాప్తంగా కౌంటింగ్ కేంద్రం వద్ద ఆదివారం ఉదయం 6 గంటల నుంచి 4 వ తేదీ సోమవారం ఉదయం 6 గంటల వరకు 144సెక్షన్ విధించారు. పోలీసు వలయం మధ్యన కౌంటింగ్ నిర్వహిస్తున్నారు. కౌంటింగ్ కేంద్రాల్లోకి పాసులున్న వారిని మాత్రమే అనుమతించనున్నా రు. 144 సెక్షన్ అమల్లో ఉన్నందునా ఎక్కడా కూడ నలుగురి కన్నా ఎక్కువ మంది గుమిగూడరాదని ఎస్పీ తెలిపారు. పార్టీ జెండాలు, కండువాలు, ప్లకార్డులు ప్ర దర్శించరాదని, నిబంధనలు అతిక్రమించిన వా రిపై చట్టపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు. కౌంటింగ్ ఏర్పాట్లను శనివారం కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్‌మహాజన్ పరిశీలించారు. కౌంటింగ్ సజావుగా జరిగేలా కౌంటింగ్ సిబ్బందికి సూచనలు చేశారు. ప్రతిటేబుల్ వద్ద కౌంటింగ్ సూపర్‌వైజర్, అసిస్టెంట్, మైక్రో అబ్జర్వర్‌లుంటారు. ఫలితాలు వెనువెంటనే మీడియాకు విడుదల చేసేందుకు కౌంటింగ్ కేంద్రం వద్ద మీడియా సెల్‌ను ఏర్పాటు చేశారు. మీడియా సెల్‌లో పెద్ద టీవీ స్క్రీన్ పెట్టారు. ఎప్పటికప్పుడు ప్రసారం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు.

నేడు ఉత్కంఠకు తెర

అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ప్రజలంతా తీవ్ర ఉత్కంఠతో ఎదురు చూస్తున్నారు. నరాలు తెగే టెన్షన్ పోటీ చేసిన అభ్యర్థులలో నెలకొంది. గెలుపు మాదే నంటే మాదంటూ కార్యకర్తలు బెట్టింగ్‌లు వేశారు. సోషల్ మీడియాలో వస్తున్న ఎగ్జిట్ పోల్స్ టెన్షన్ పెట్టిస్తున్నాయి. గడియగడియకో తీరు వస్తున్నాయి. వీటిని చూస్తున్న ఏది నమ్మాలో తెలియని ఆయోమయస్థితిలో ఉన్నారు. ఎప్పుడు తెల్లారి పో తుందా.. ఫలితాలు ఎప్పుడు వస్తాయా అన్నా ఆత్రుత నెలకొంది. హోటళ్లు, చౌరస్తాలలో ఎక్కడ చూసినా నలుగురినోట అదే మాట. ఏపార్టీ గెలుస్తుందన్నదే చర్చ జరుగుతోంది. ఆదివారం ఉదయం 9గ ంటల వరకు తొలిఫలితం వెలువడే అవకాశం ఉంది. అన్ని మండలాల నుంచి పార్టీల కార్యకర్తలు, అభిమానాలు పెద్ద సంఖ్యలో జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి స్టేజీ వద్ద పెద్ద సంఖ్యలో జనం గుమి గూడి ఫలితాల కోసం ఎదురు చూసే అవకాశం ఉన్నందున అక్కడి హోటళ్లు కిక్కిరిసి పోనున్నాయి.

బద్దెనపల్లి కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన టేబుళ్లు

బాల శాస్త్రవేత్తలుగా రాణించాలి

- డీఈవో రమేశ్‌కుమార్
- జిల్లాస్థాయి బాలల జాతీయ సైన్స్ కాంగ్రెస్ పోటీలు

విద్యార్థులను అభినందిస్తున్న డీఈవో రమేశ్‌కుమార్

తెలంగాణ చౌక్, డిసెంబర్ 2: విద్యార్థులు చదువుతో పాటుగా సైన్స్‌పై అవగాహన పెంపొందించుకోని చిన్ననాటి నుండే బాల శాస్త్రవేత్తలుగా రాణించాలని డీఈవో రమేశ్‌కుమార్ పిలుపు నిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని గీతాగనర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 31వ జిల్లాస్థాయి బాలల జాతీయ సైన్స్ కాంగ్రెస్ పోటీలకు హాజరై, మాట్లాడారు. ఈ విద్యార్థులు ఇలాంటి పోటీల్లో పాల్గొంటే శాస్త్రీయ వైఖరి, పోటీతత్వం పెంపొందుతున్నారు. జిల్లా వ్యాప్తంగా 61 ప్రాజెక్టు పోటీల్లో పాల్గొన్నాయి. ఉత్తమ ప్రతిభ చూపి రాణించిన 8 ప్రాజెక్టులను ఎంపిక చేసి బహుమతులు ప్రదానం చేశారు. కాగా ఇందులో నుంచి అత్యత్తుమ ప్రతిభ చూపిన నాలుగు ప్రాజెక్టులను ఈ నెల 5న హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు వివరించారు. ఇక్కడ డీఎస్‌వో పాముల దేవయ్య, జిల్లా అకాడమిక్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు కొండూరి పరామర్శ

రాములు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రవీందర్‌రావు

గంభీరావుపేట, డిసెంబర్ 2: మండలంలోని పలు గ్రామాల్లో బాధిత కుటుంబాలను శనివారం నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు పరామర్శించారు. సముద్రలింగాపూర్ సర్పంచ్ మోతె రాజిరెడ్డి తండ్రి రాములు ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. కొండూరి రాములు చిత్ర పటానికి పూల మాలవేసి నివాళులర్పించారు లింగన్నపేటలో బీఆర్ఎస్ నేత జున్ను తల్లి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని ఓదార్చారు. అనంతరం ఏఎంసీ డైరెక్టర్ ఫరాన్ అహ్మద్ సోదరి వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. ఆయన వెంట సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామిగౌడ్, జడ్పీకోఆప్షన్ అహ్మద్, నేతలు కొమిరిశెట్టి లక్ష్మణ్, వంగ సురేందర్‌రెడ్డి, లింగన్నగారి దయాకర్‌రావు, గంధ్యాడపు రాజు, కమ్మరి రాజారాం, మోతె దేవరెడ్డి, ఎర్ర రామాంజగౌడ్, వహీద్, మట్ట మల్లారెడ్డి, బిల్లా గోపాల్, తలారి అంజయ్య, కృష్ణమూర్తి, పాపారావు, తదితరులు ఉన్నారు.

బెటాలియన్‌లో ఆవరణలో మొక్క నాటిన కమాండెంట్ శ్రీనివాసరావు

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

- 17 వ పోలీస్ బెటాలియన్ కమాండెంట్ శ్రీనివాసరావు

సిరిసిల్ల రూరల్, డిసెంబర్ 2: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని 17వ పోలీస్ బెటాలియన్ కమాండెంట్ శ్రీనివాసరావు అన్నారు. శనివారం సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 17వ పోలీస్ బెటాలియన్‌లో హరితహారంలో భాగంగా మొక్కలను నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కను నాటి నీరు పోశారు. అనంతరం ఆయన మాట్లాడారు. చెట్లు మానవాళి మనుగడకు దోహదం చేస్తాయని చెప్పారు. మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్‌లు జయప్రకాశ్‌నారాయణ, పార్థసారథిరెడ్డి, అధికారులు ఉన్నారు.

గిరిజన మహిళా డిగ్రీ కాలేజీలో కబడ్డీ క్యాంప్

క్రీడాకారులతో ఎస్ఐ వెంకటేశ్వర్లు, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అంతయ్య

సిరిసిల్ల రూరల్, డిసెంబర్ 2: తంగళ్లపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం కబడ్డీ క్యాంప్‌ను ఎస్ఐ వెంకటేశ్వర్లు, కబడ్డి అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కోడి అంతయ్య ప్రారంభించారు. ఈనెల 4, 5, 6 తేదీల్లో నిజామాబాద్‌లో అంతర్‌జిల్లా కబడ్డీ పోటీలకు క్రీడాకారులను ఎంపిక చేయనున్నారు. ఈ నేపథ్యంలో కబడ్డీ క్యాంపు ఏర్పాటు చేసి క్రీడా కారులకు మెలకువలు నేర్పిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రజని, సింగారపు తిరుపతి, బొడ్డు రాములు, ముస్తఫా, గుడ్ల రవి, సిరిసిల్ల మండలాధ్యక్షుడు బొడ్డు నారాయణ, మదన్, జిల్లా రిఫరీ బోర్డు చైర్మన్ రవీందర్‌రావు, బిజిలి మల్లేశం, కానిస్టేబుళ్లు రవి, శ్రీనివాస్, లచ్చన్న, పీఈటీ నాగరాణి, కోచ్ ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ గుడెల్లి వినోద్, S/o కనకయ్య, R/o. ఓబులాపురం గ్రామం, ఇల్లంతకుంట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీస్థలం, దీని యొక్క విస్తీర్ణం: 242.00 చ.గజాలు, దీని యొక్క సర్వే నెంబరు. 218H/5/1/2, ఓబులాపురం గ్రామం, ఇల్లంతకుంట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 02-12-2023 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్సి., ఎల్.ఎల్.బి.,
సిద్దర్థనగర్, సిరిసిల్ల, జి॥ రాజన్న సిరిసిల్ల.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ బోనగిరి జీవన్ కుమార్, S/o కనుకయ్య, R/o. అనంతగిరి గ్రామం, ఇల్లంతకుంట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీస్థలం, ప్లాట్ నం. 196 లోని కొంతభాగం, దీని యొక్క విస్తీర్ణం: 125.00 చ.గజాలు, దీని యొక్క సర్వే నెంబరు. 496/2, అనంతగిరి గ్రామం, ఇల్లంతకుంట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 02-12-2023 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్సి., ఎల్.ఎల్.బి.,
సిద్దర్థనగర్, సిరిసిల్ల, జి॥ రాజన్న సిరిసిల్ల.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ మహమ్మద్ అస్మబానూ, W/o మహమ్మద్ అసద్, R/o. న్యూ అర్బన్ కాలనీ, వేములవాడ టౌన్ మరియు మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన H.No. 2-104 కు సంబంధించిన ఖాళీస్థలం లోని కొంతభాగం, దీని యొక్క విస్తీర్ణం: 182.55 చ.గజాలు, సుద్దాల గ్రామం, కోనరావుపేట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 02-12-2023 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్సి., ఎల్.ఎల్.బి.,
సిద్దర్థనగర్, సిరిసిల్ల, జి॥ రాజన్న సిరిసిల్ల.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ MD. ఫౌజియా, W/o అంజాద్, R/o. న్యూ అర్బన్ కాలనీ, వేములవాడ టౌన్ మరియు మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన H.No. 2-104 కు సంబంధించిన ఖాళీస్థలం లోని కొంతభాగం, దీని యొక్క విస్తీర్ణం: 182.55 చ.గజాలు, సుద్దాల గ్రామం, కోనరావుపేట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 02-12-2023 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్సి., ఎల్.ఎల్.బి.,
సిద్దర్థనగర్, సిరిసిల్ల, జి॥ రాజన్న సిరిసిల్ల.